


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 28 పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 29 - సెప్టెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# ప్రజలకు నాయకులు కార్యకర్తలు దగ్గరగా ఉండాలి

- మంచి-చెడులు వివరించాలి - ముఖ్యమంత్రి చంద్రబాబు
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం టెలీకాన్ఫరెన్స్
- ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరన్న సీఎం
- జీఎస్టీ ఉత్సవ్ నిర్వహణపై పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలకు సూచనలు
- రాష్ట్రానికి ఆదాయం తగ్గినా ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ది చేకూరుతుందని వ్యాఖ్య
- కేంద్రం తీసుకొచ్చిన ఈ మార్పులను ఈ మార్పులను ప్రజలకు వివరించాలని క్యాడర్కు దిశానిర్దేశం
- రానున్న కాలంలో ప్రజలపై 1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు



కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా విద్యుత్ కొనుగోళ్లల్లో దాదాపు 1000 కోట్ల రూపాయలు ఆదా చేసినందున, ఆ మేరకు రానున్న కాలంలో ప్రజలపై 1000 కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేసిందని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన అసమర్థ విధానాల వల్ల ప్రజలపై విద్యుత్ ఛార్జీల రూపంలో భారం పడిందని మండిపడ్డారు. 15 నెలల కాలంలో విద్యుత్ - మిగతా 2 లో

## 2027 నాటికి దేశంలోనే నెంబర్ వన్ టూరిజం హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం

హాజరైన సీఎం చంద్రబాబు, మంత్రి కందుల దుర్గేష్, అధికారులు

సహజసిద్ధ వనరులు, ప్రకృతి సౌందర్యం, వైవిధ్యమైన సంస్కృతి, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాల మేళవింపుతో ఆంధ్రప్రదేశ్ పర్యాటకులకు ఓ స్వర్గధామంగా నిలవగలదని, దీనికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు

ప్రజల్లో పెరుగుతున్న ఒత్తిళ్లు, మానసిక ఆందోళనలకు ఉపశమనం ఇచ్చేది పర్యాటక ప్రదేశాలు, ఆధ్యాత్మిక కేంద్రాలేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మూడు నెలలపాటు బాగా కష్టపడిన వ్యక్తులు ఓ వారం లేదా పది రోజులు విశ్రాంతి కోసం విదేశాల్లోని పర్యాటక ప్రదేశాలకు వెళ్తారని, - మిగతా 2 లో

## తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు టీవీకే




40కు చేరిన మృతుల సంఖ్య

కరూర్ తొక్కిసలాట ఘటనపై హైకోర్టును ఆశ్రయించిన టీవీకే పార్టీ

విజయ్ ఇంటి వద్ద భారీ భద్రత

ఘటనపై విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా సీబీఐకి అప్పగించాలని కోరనున్నట్లు టీవీకే న్యాయవాది ఎస్ అరివళగన్ చెప్పారు

సోమవారం (సెప్టెంబర్ 29) మధ్యాహ్నం 2:15 గంటలకు హైకోర్టులోని మధురై బెంచ్‌కు కేసు విచారణకు వస్తుందని తెలిపారు

## హైదరాబాదులో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

తీవ్ర జ్వరంతో బాధపడుతున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

హైదరాబాద్‌లోని నివాసానికి వెళ్లి పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీఎం

పవన్‌కు పూర్తి

విశ్రాంతి అవసరమని వైద్యుల సూచన

త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న పవన్‌ను ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత ఐదు రోజులుగా పవన్ కల్యాణ్ వైరల్ జ్వరంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. - మిగతా 2 లో

## తెలంగాణ గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

8 టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫైనల్ ఫలితాలు శనివారం విడుదల

8 మొత్తం 783 ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి

8 5.5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా తుది జాబితా ప్రకటన

8 దసరా పండుగలోపే నియామక పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు

8 పరీక్షల తర్వాత 10 నెలల్లోనే ఫలితాలు ఇచ్చామన్న టీజీపీఎస్సీ చైర్మన్

8 అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న మెరిట్ జాబితా

తెలంగాణలో గ్రూప్-2 ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. 2022 నోటిఫికేషన్‌కు సంబంధించిన 783 గ్రూప్-2 పోస్టుల తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నేడు ప్రకటించింది. ఇందులో ఒక పోస్టు భర్తీ కాలేదు. టీజీపీఎస్సీ తాజా ప్రకటనతో ఎంపికైన అభ్యర్థుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన రాత పరీక్షలకు - మిగతా 2 లో

## శాంతించిన మూసీ..ఎంజీబీఎస్‌లో బురద తొలగింపు పనులు వేగవంతం



మూసీ నదికి తగ్గిన వరద ఉద్ధృతి

ఎంజీబీఎస్‌లో భారీగా పేరుకుపోయిన బురద

శుభ్రపరిచే పనుల్లో నిమగ్నమైన ఆర్టీసీ సిబ్బంది

మధ్యాహ్నం నుంచి బస్సులకు అనుమతి లభించే అవకాశం


ప్రత్యామ్నాయ ప్రాంతాల నుంచి కొనసాగుతున్న బస్సు సర్వీసులు

పికప్ పాయింట్లకు వెళ్లాలని పయాణికులకు అధికారుల సూచన

హైదరాబాద్ నగరానికి ఊరట లభించింది. మూసీ నదికి వరద ఉద్ధృతి తగ్గడంతో నగరంలోని కీలకమైన మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటోంది. వరద నీరు వెనక్కి వెళ్లినప్పటికీ, - మిగతా 2 లో

## నాకు పదేళ్ల సమయం ఇవ్వండి న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా

- పదేళ్లలో న్యూయార్క్‌ను మరిపించే నగరం నిర్మిస్తానని సీఎం రేవంత్ రెడ్డి ధీమా
- రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి సీఎం రేవంత్ శంకుస్థాపన శంకుస్థాపన
- సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్
- కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో ఎఫ్‌సీడీఏ భవనానికి శంకుస్థాపన
- ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం ముఖ్యమంత్రి రేవంత్ వ్యక్తం చేశారు
- ప్రాజెక్ట్‌పై వస్తున్న విమర్శలను ఖండించిన ముఖ్యమంత్రి
- ఇది తన వ్యక్తిగత ఆస్తుల కోసం కాదని, భవిష్యత్ తరాల కోసమేనని స్పష్టీకరణ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ కార్యాచరణకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. 15 వేల చదరపు అడుగుల్లో రూ.20 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా నాలుగు నెలల్లో ఈ నిర్మాణం పూర్తి కానుంది. అనంతరం ఫ్యూచర్ సిటీలో జరిగే అభివృద్ధి పనులు, పరిశ్రమలు, లే అవుట్లలకు ఎఫ్‌సీడీఏ అధికారులు అనుమతులు ఇవ్వనున్నారు. ఈ ప్రాజెక్టు శంకుస్థాపనకు సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ ఉన్నారు. రావిర్యాల-ఆమన్‌గల్ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1కు సీఎం భూమి పూజ చేశారు.

**నాకు పదేళ్ల సమయం ఇవ్వండి, న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీపై కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు ఇక్కడ భూములు ఉన్నందువల్లే ఫ్యూచర్ సిటీ కడుతున్నానని అంటున్నారని ధ్వజమెత్తారు. నా కోసం కాదు భవిష్యత్తు తరాల కోసం ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టామని స్పష్టం చేశారు. చంద్రబాబు, వైఎస్ఆర్ ముందు తరాల కోసం ఆలోచించారని, అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వచ్చాయని గుర్తు చేశారు. మన భవిష్యత్తుకు ప్రణాళికలు మనమే రచించుకోవాలని - మిగతా 2 లో

# కాకతీయులపై కొత్త వెలుగుల



కోదాడలోని ముస్లిం శ్మశానవాటికలో లభించిన తొమ్మిది గుత్తుల రాగిపలకల మీద రాసివున్న శాసనాల ఆధారంగా కాకతీయ వంశావళిని తిరగరాయాల్సిన అవసరం ఉంది. ఆ శాసనప్రతులింకా వెల్లడి కాలేదు కానీ, వాటిలోని విశేషాలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారాను, గత నెల 27న జూమ్ మీటింగులో ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారాను మైసూరులోని ఏఎస్సై శాసనాధ్యయన శాఖ డైరెక్టరు కె.మునిరత్నంరెడ్డి వెల్లడించారు. వాటి ద్వారా తెలిసిన శాసనాంశాలను యథార్థమని అంగీకరిస్తే... కాకతీయుల వంశావళిని తిరిగి రాయవలసి వస్తుంది.కోదాడ మొదటి రాగిశాసనంలో పేర్కొన్నట్టుగా విగ్రహవెట్టి, సకలశ్రీ, గుండ -1, ఎర్ర, అతని కుమారులు గుండ - 2, బేతియ, గోనకలు - ఇది తొలి కాకతీయుల వరుస. తర్వాత కాకతీయ వంశక్రమం కాకర్త్య గుండన నుంచి మారలేదు ఇప్పటివరకు. కోదాడ తొలి రాగిశాసనం 'విగ్రహవెట్టి' అని పేర్కొంటే, మాంగల్లు శాసనం 'సామంతవొద్ది సంజ్ఞామ్' అంటున్నది. 'సామంతవిష్టి' అని 2వ బేత(1090) కాజీపేట దర్గా శాసనం కూడా చెప్తున్నది. వెట్టి, వొద్ది, విష్టి సమానార్థకాలు. విష్టి (వెట్టి) వంశం కాదు, అదొక అధికార పదవి. విష్టి అనే పదం రాష్ట్రకూట రాజప్రతినిధి 'శంకరగండరస'కు కూడా ఉంది. వెట్టి చేయించే అధికారులే సామంతవెట్టి.విష్టి పన్ను వసూలు చేసే రాష్ట్రకూట పాలనా యంత్రాంగం ఉన్నతాధికారులు తమ కుటుంబాలను 'విష్టి' పేరుతో పిల్చుకున్నారు. (ఐఏపీ, వరంగల్: ఆకునూరు శాసనంలో విట్టి నారాయణ, 38) 'విష్టి' విధానం వాకాటక, రాష్ట్రకూట, చాళుక్య శాసనాల ద్వారా తెలుస్తున్నది. ఒకప్పుడు రాజులకు మాత్రమే 'విష్టి' చేయించే అధికారం కాలక్రమేణా సామంతులు, అధికారులు, భూస్వాములు, మంత్రులకు లభించింది. కాకర్తి గ్రామ నామం 2, 3వ కోదాడ రాగిశాసనాల్లో పేర్కొన్నారు. ఆ గ్రామంలో సకలశ్రీ పేరు మీద సకలేశ్వరాలయం, గుండ - 1 పేరు మీద గుండేశ్వర భట్టారకాలయం నిర్మితమైనట్టు ఆ శాసనాల వల్ల తెలుస్తున్నది. కాకర్తి ఎక్కడుందో తేలలేదు. మునిరత్నం జూమ్ మీటింగు వల్ల తెలిసిన వివరాలను బట్టి కోదాడ రాగి శాసనాల్లో పేర్కొన్న దానగ్రామాలు 12 (o4 మధిర గ్రామాలు), వాటి సరిహద్దు గ్రామాలు 77. ఇవి ఎక్కడున్నాయో వెతికిపట్టుకుంటే కొండపల్లి విషయంలో ఏయే గ్రామాలెక్కడున్నాయో తెలుస్తుంది. కొత్త తెలంగాణ చరిత్రబృందం పరిశీలనలో కొన్ని సరిహద్దు గ్రామాలు యాతవాకిళ్ల, ఘట్టికల్లు, కుడకుడ, లోచెరువులు, మూసీనది సూర్యాపేట జిల్లాలోనూ, అలాగే పాలేరు, జువ్విపాడు (జూపెడ) ఖమ్మం జిల్లాలో ఉన్నట్లు తెలిసింది. మిగతా గ్రామాలు ఈ పరిసరాల్లోనే గుర్తించే అవకాశముంది.ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర - సంస్కృతి సంపుటాలలో 'మధ్యయుగ ఆంధ్రదేశం' (క్రీ.శ. 1000%-%1324) సంపుటి, పే.108లో నల్గొండ జిల్లా 2వ శాసనసంపుటి, శా.సం.25 క్రీ.శ. 1149నాటి శాసనంలో ఉన్న కొండపల్లి నాడు నేలకొండపల్లి మండలం కూడి ఉన్నటువంటిది. ఈ విభాగం కందూరుచోడుల సిరికొండ రాజ్యంలో భాగంగా ఉండేదని తెలుస్తోంది. అంటే ఈ కొండపల్లి విజయవాడ సమీపంలోని కొండపల్లి కోట కాదనేది విస్పష్టం. కాకతీయుల తొలి నివాసం తెలంగాణలోనే ఉందని చెప్పవచ్చు. కాకతీయుల శాసనాలన్నింటిలోను పేర్కొన్న కాకతిపురం హన్మకొండనే... అందులో విభేదమవసరం లేదు. తొలినాళ్ళ కాకర్తి ఏదన్నది వెతికితే సరిపోతుంది.పోతే దుర్జయుడు కాకతీయుల మూలపురుషుడా? దుర్జయుడనే పురాణపురుషుడు భాగవత పురాణాన్ని బట్టి మాంధాత కుడితొడ నుంచి పుట్టినవాడు. దుర్జయ నామం వంశమూలకంగా చెప్పుకుంటున్నవారు అతని వంశపారంపర్యంగా వచ్చిన పాలకులు కాదు. దుర్జయుడు తీరాంధ్రప్రాంతాల పాలకులందరికీ వంశకర్తగా చెప్పుకున్న శాసనాలెన్నో ఉన్నాయి. ఏ దుర్జయుడు? 2వ బేతరాజుకు శైవదీక్షనిచ్చిన గురువులు రాసిన శాసనంలో 'దుర్జయ' నామం వచ్చింది. రెండవసారి మైలమ గురువు ధర్మశంభు రాయించిన బయ్యారం శాసనంలో మళ్ళీ 'దుర్జయ' నామం కనిపించింది. కొలనుపాక శాసనంలో ఇంకొకసారి దుర్జయుని పేరొస్తుంది. మధ్యలో ఎవరి శాసనాల్లోనూ దుర్జయవంశం అని చెప్పుకున్న దాఖలాలు లేవు. దుర్జయుని పేరు కాకతీయులకున్న ప్రశస్తుల్లో అతిశయంగా చెప్పబడ్డదే తప్ప నిజంగా వంశం పేరు కాదనిపిస్తున్నది.వెన్ననృపుడని చెప్పింది బయ్యారం శాసనం. అది వేయించింది మైలమాంబ. అంతకు ముందు శాసనాలలో వెన్నరాజు పేరెందుకు లేదు? గూడూరు శాసనంలో 'బొంఅంటి వెన్నడను సంభవుడయ్యె' అని ఉంది. అతనిని ఎర్రభూపతి కొడుకుగా పేర్కొన్నారు. ఆధార శాసనాలేవీ అంతకుముందు బయటపడలేదు. ఇప్పుడు కోదాడ శాసనాలు పేర్కొన్న విగ్రహవెట్టే వెన్నడుగా చెప్పబడ్డాడేమో. అయితే అతని కొడుకు ఎర్ర కాదు సకలశ్రీ, అతని కొడుకు 1వ గుండ అని కొత్త శాసనాలు వెల్లడిస్తున్నాయి. ఊహాలెపుడు చరిత్రను నిర్మించలేవు. తేల్చిన ఆధారాలతోనే చరిత్ర మళ్ళీ రాసుకోవాలి. తామెపుడో చెప్పిన సంగతులకే విధేయంగా ఉండనవసరం లేదు. కొత్త చరిత్ర తెలిసినపుడు పాత చరిత్రను తిరిగి రాసుకోవడం చరిత్రకారుల కనీస బాధ్యత.

# ప్రజలకు నాయకులు, కార్యకర్తలు దగ్గరగా ఉండాలి



**మొదటిపేజీ తరువాయి** - రంగాన్ని గాడిన పెట్టడంతో పాటు అనేక సమస్యలను పరిష్కరించామని వెల్లడించారు. నేడు తక్కువ ధరకే విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామన్నారు. పార్టీ కార్యకర్తలైనా, నాయకులైనా ప్రజలకు ఎప్పుడూ దగ్గరగా ఉంటూ మంచి చెడులను వివరించాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరని హితవు పలికారు. 11 మంది వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా, అదే పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు మాత్రం సభకు రావటం ఏం ద్వంద్వ వైఖరి డ్రామా అని చంద్రబాబు నిలదీశారు. సూపర్ సిక్స్ సహా అనేక మేనిఫెస్టో హామీలను నెరవేర్చామని గుర్తు చేశారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి జరుగుతుందని, దేశంలో ఇదొక నూతన అధ్యాయమని కొనియడారు. జీఎస్టీ సంస్కరణలతో ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ మార్పులను ప్రజలకు వివరించి చెప్పాలని సూచించారు. కనీసం రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. కూటమి పార్టీలు ఉమ్మడిగా జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారాన్ని నిర్వహించాలని చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు. పారిశ్రామిక, ఆటో మొబైల్, ఫార్మా, వంటి కంపెనీలకు జీఎస్టీ సంస్కరణలతో మేలు జరుగుతుందని వివరించారు.టూ వీలర్, ఏసీలు, కార్లు వంటి ఇంటి వస్తువుల ధరలు తగ్గుతాయన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువుల రేటు తగ్గాయని, రోగులు వాడే మందులపై జీఎస్టీ లేదన్నారు. ప్రధాని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని గుర్తు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు 8 వేల కోట్ల మేర లబ్ధి జరగుతుందని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం తగ్గినా సంస్కరణల వల్ల ప్రజలు ఆర్థికంగా బలోపేతం అవుతారని అభిప్రాయపడ్డారు. సుపరిపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏం చేశామో వివరించామని, అదే తరహాలో జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యకర్తల భాగస్వామ్యంతో యోగా డే సక్సెస్ అయిందని, ఇప్పుడు జీఎస్టీ ఉత్సవ్?ను సక్సెస్ చేయాలని కోరారు. తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

# 2027 నాటికి దేశంలోనే నెంబర్ వన్ టూరిజం హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతాం



**మొదటిపేజీ తరువాయి** - ఆ సేద తీరుడు వారికి పునరుత్తేజాన్ని ఇస్తుందని ఆయన అన్నారు.సహజసిద్ధ వనరులు, ప్రకృతి సౌందర్యం, వైవిధ్యమైన సంస్కృతి, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాల మేళవింపుతో ఆంధ్రప్రదేశ్ పర్యాటకులకు ఓ స్వర్గధామంగా నిలవగలదని, దీనికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి ప్రతి పౌరుడూ బ్రాండ్ అంబాసిడర్ కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీ కార్వాన్ టూరిజం బస్సులను మంత్రి కందుల దుర్గేష్, చైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటకశాఖ అధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలిలతో కలిసి పరిశీలించారు. బస్సులోని సౌకర్యాలు, వసతులు తెలుసుకున్నారు. కేరళ బోట్ ఆపరేటర్లతో ముఖాముఖీ మాట్లాడారు. స్వదేశీ దర్శన్ 2.0 పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం, అతిథ్య రంగంలో ప్రతిభ చూపిన వారికి టూరిజం ఎక్సలెన్సీ అవార్డులు అందజేశారు."అతిథి దేవో భవ" మన విధానమని, ఆత్మీయతను పంచుతూ, మన ఆహార రుచులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశేషాలు పర్యాటక అభివృద్ధికి గ్రోత్ ఇంజిన్లుగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. గతంలో పర్యాటకం అంటే కేవలం దేవాలయాల పర్యటన మాత్రమేనని, కానీ ఇప్పుడు అది దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే కీలక రంగమని గుర్తు చేశారు. అమెరికాలో పర్యాటక రంగం ద్వారా 2.6 ట్రిలియన్ డాలర్ల ఆదాయం వస్తోందని, భారతదేశంలోనూ విస్తారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. లక్ష రూపాయల పర్యటనలో ఖర్చు చేస్తే వేల మందికి ఉపాధి కల్పించవచ్చని ఆయన అన్నారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించామని, పర్యాటకం ద్వారా భారీ ఆదాయం, ఉపాధి, ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. "ప్రస్తుతం నిలిచేది ఒక్క ఇజం - అది టూరిజమే" అని చంద్రబాబు స్పష్టం చేశారు.గత 15 నెలల్లోనే రాష్ట్రంలో రూ.10,600 కోట్ల పెట్టుబడులు పర్యాటక రంగంలో ప్రవేశించాయని సీఎం తెలిపారు. రాబోయే మూడేళ్లలో 50 వేల హోటల్ గదులు, 10 వేల హోం స్టేలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. సంస్కృతి సంప్రదాయాల ఆధారంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తిరుమల, అన్నవరం వంటి ప్రాంతాల్లో వెడ్డింగ్ డెస్టినేషన్లు, బౌద్ధ కేంద్రాల్లో కుంభమేళా తరహా ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని చెప్పారు. విజయవాడ దసరా ఉత్సవాలను మైసూరు, కోల్?కతా స్థాయిలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అమెరికా గ్రాండ్ కానియన్ తరహాలో గండికోట మనకు ఉందని, గుజరాత్‌లోని కచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసినట్టు ఆంధ్రలోనూ అనేక ప్రాజెక్టులు చేపడతామని వెల్లడించారు. ప్రభుత్వం మాత్రమే ఖర్చు చేస్తే పురోగతి సాధ్యం కాదని, అందుకే పీపీపీ మోడల్లో 70 సాహస పర్యాటక ప్రాజెక్టులు త్వరలో అనుమతిస్తామని తెలిపారు.2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రగామి టూరిజం హబ్?గా తీర్చిదిద్దుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, రుషికొండలో భవనాలను కూల్చి రూ.450 కోట్లతో ప్యాలెస్ నిర్మాణం ద్వారా ప్రజా ధనం వృథా చేశారని అన్నారు. చంద్రగిరి కోట లైటింగ్, ప్రకాశం బ్యారేజ్ లైటింగ్ వంటి సౌకర్యాలను కూడా నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. సాంకేతికతను పర్యాటకానికి జోడిస్తే అద్భుత ఫలితాలు సాధ్యమని తెలిపారు.మండువా లోగిళ్లు, పురాతన ఆలయాలు, నదీ తీరాలు, కొండలు, సముద్రతీరాలు వంటి అనేక పర్యాటక ప్రదేశాలు రాష్ట్రంలో ఉన్నాయని, ప్రతి ప్రాంతానికీ ప్రత్యేకమైన వంటకాల రుచులు ఉన్నాయని, వీటిని పర్యాటక థీమ్ ప్రాజెక్టులుగా మార్చ వచ్చని సూచించారు. కేంద్ర సహకారంతో అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్, అన్నవరం, అహోబిలం, సింహాచలం, బొర్రా గుహలు, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులు అభివృద్ధి చెందు తున్నాయని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం పాలసీ ఆపరేషన్ గైడ్‌లైన్స్‌ను విడుదల చేసిన సీఎం, బాపట్ల గోల్డెన్ శాండ్ బీచ్ను వర్చువల్‌గా ప్రారంభించారు. అలాగే ఏపీ టూరిజం హోమ్‌స్టే పోర్టల్ను ఆవిష్కరించి, అరకు, విశాఖ, కోనసీమ హోమ్ స్టే యజమానులతో వర్చువల్‌గా సంభాషించారు.

# నాకు పదేళ్ల సమయం ఇవ్వండి, న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా



**మొదటిపేజీ తరువాయి** - సూచించారు. గత పాలకుల నుంచి మంచి ఉంటే నేర్చుకోవాలన్నారు.'ఎన్నాళ్లు ఇలా న్యూయార్క్, సింగపూం, దుబాయి గురించి చెప్పుకుంటాం. చాలా మంది విదేశాలకు వెళ్లి వచ్చి అద్భుతంగా నిర్మాణాలు ఉన్నాయని చెబుతుంటారు. ఎన్నాళు విదేశాల గురించి చెప్పుకుంటాం. మనం కూడా అలా తయారు కావాలి కదా? నాకు పదేళ్లు సమయం ఇవ్వండి న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా. 70 ఏళ్ల నుంచి విదేశాల గురించే చెప్పుకుంటున్నాం. 70 ఏళ్ల తర్వాత కూడా మన గురించి ప్రపంచం మాట్లాడుకునే పనులు చేయొద్దా. అభివృద్ధి పనుల వల్ల కొందరికి ఇబ్బందులు కలగవచ్చు. వాటి వల్ల నష్టపోయేవారిని అన్ని విధాలా ఆదుకుంటాం.' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ** : దక్షిణ భారతంలో పోర్టులేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే, అందుకే అమరావతితో ఫ్యూచర్ సిటీని అనుసంధానం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీకి ఏం తక్కువ అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. అందుకే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నానికి 12 లేన్ల రోడ్డు వేయబోతున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ నుంచి చెన్నైకి బుల్లెట్ ట్రైన్ వయా అమరావతికి కేంద్రం ఒప్పుకుందని హర్షించారు.ఫ్యూచర్ సిటీలో 500 ఫార్చ్యూన్ కంపెనీలు : ఫ్యూచర్ సిటీలో 500 ఫార్చ్యూన్ కంపెనీలు కొలువు తీరాలన్నది తన కల అని సీఎం రేవంత్ చెప్పారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం 80 ఫార్చ్యూన్ కంపెనీలే ఉన్నాయని గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ విషయంలో చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటామన్నారు. చిన్నచిన్న విషయాలకు కోర్టులకు వెళ్లి ఇబ్బంది పడొద్దని హితవు పలికారు. ఎలాంటి సమస్య ఉన్నా నేను పరిష్కరిస్తా, దీని కోసం ఓ మెకానిజం ఏర్పాటు చేస్తామన్నారు."మీ భూములను గుంజుకునే ఆలోచన నాకు లేదు. ఏదైనా సమస్య ఉంటే కోర్టు బయట మాట్లాడుకుని తేల్చుకుందాం. కోర్టులకు వెళ్తే చట్ట ప్రకారం నష్టపరిహారం వస్తుంది. కోర్టు బయట మాట్లాడుకుంటే అంతకన్నా ఎక్కువ రావచ్చు. సింగరేణి కార్యాలయం ఇక్కడ నిర్మించండి. సింగిరేణికి ప్రధాన కార్యాలయానికి 10 ఎకరాలు కేటాయిస్తున్నాం. ఏడాదిలోగా సింగరేణి ఆఫీసు ఫ్యూచర్ సిటీలో నిర్మించాలని శ్రీధర్‌బాబును కోరుతున్నాను. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెట్ అథారిటీని డిసెంబరు నాటికి పూర్తి చేస్తాం. ఎఫ్‌సీడీఏ, స్కిల్ వర్శిటీలను డిసెంబరు నాటికి పూర్తి చేస్తాం. డిసెంబర్ నుంచి ముఖ్యమైన కార్యక్రమాలు ఎఫ్‌సీడీఏ నుంచే చేపడతా." మీర్‌ఖాన్‌పేటలో 2.11 ఎకరాల్లో ఎఫ్‌సీడీఏ భవన నిర్మాణం జరగనుంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ హైవేలను కలుపుతూ కొత్త ఈస్ట్?-వెస్ట్ ట్రంక్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. 7 మండలాలు, 56 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఫ్యూచర్ సిటీ విస్తరణ అనేది జరగనుంది. ఈ ప్రాజెక్టులో ప్రపంచ బ్యాంకు, జపాన్ సంస్థల భాగస్వామ్యంతో నిర్మాణం చేయనున్నారు. నెట్?-జీరో స్మార్ట్ సిటీగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఓఆర్ఆర్?, ఆర్ఆర్ఆర్ కలుపుతూ వందమీటర్ల వెడల్పుతో గ్రీన్?ఫీల్డ్ రేడియల్ రోడ్లు నిర్మాణం కూడా చేపట్టనున్నారు.

# హైదరాబాదులో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి** - ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు విచారించారు. ఈ సందర్భంగా పవన్‌తో కాసేపు మాట్లాడిన చంద్రబాబు, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్ ప్రస్తుతం పూర్తి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనకు అవసరమైన చికిత్స కొనసాగుతోందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన అధినేత ఆరోగ్యంపై ముఖ్యమంత్రి స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించడం, వారి మధ్య ఉన్న వ్యక్తిగత ఆత్మీయతను, పొత్తు ధర్మాన్ని తెలియజేస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# తెలంగాణ గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి** - సుమారు 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసిన కమిషన్, ఆ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తి చేసింది. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్లు, మెరిట్ ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా తుది మెరిట్ జాబితాను రూపొందించింది. ఈ పరీక్షల్లో 600 మార్కులకు గాను అత్యధికంగా 447.08 మార్కులు నమోదైనట్లు కమిషన్ వెల్లడించింది.ఈ నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-2, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎంపికైన వారికి దసరా పండుగకు ముందే నియామక పత్రాలు అందజేయాలని కమిషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.ఫలితాల విడుదలపై టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ, పరీక్షలు నిర్వహించిన 10 నెలల వ్యవధిలోనే తుది ఫలితాలు ఇచ్చామని, గ్రూప్-1 వివాదం లేకపోయి ఉంటే ఫలితాలు మరింత తొందరగా వచ్చేవని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా, కట్-ఆఫ్ మార్కుల వివరాలు అధికారిక వెబ్‌సైట్ `tspsc.gov.in`లో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్‌తో ఫలితాలను చూసుకోవచ్చని కమిషన్ సూచించింది.

# శాంతించిన మూసీ..ఎంజీబీఎస్‌లో బురద తొలగింపు పనులు వేగవంతం



**మొదటిపేజీ తరువాయి** - బస్ స్టేషన్ ప్రాంగణంలో భారీగా బురద పేరుకుపోయింది. దీంతో ఆర్టీసీ అధికారులు పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేశారు.ముఖ్యంగా ఎంజీ బీఎస్‌కు వచ్చే దారిలోని శివాజీ బ్రిడ్జి వద్ద, బస్ స్టేషన్‌లోని 56, 58, 60 నంబర్ ప్లాట్‌ఫారాల వద్ద బురద పేరుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, ఆర్టీసీ సిబ్బంది యుద్ధప్రాతిపదికన శుభ్రపరిచే పనులను చేపట్టారు. బురదను పూర్తిగా తొలగించిన తర్వాత ఈరోజు మధ్యాహ్నం నుంచి బస్సులను తిరిగి ఎంజీబీఎస్‌లోకి అనుమతించే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతానికి జిల్లాలకు వెళ్లే బస్సు సర్వీసులను నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి నడుపుతున్నారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, జేబీఎస్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక పికప్ పాయింట్లకు చేరుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్లు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఈ తాత్కాలిక పికప్ పాయింట్ల నుంచే బస్సులు ఎక్కాలని స్పష్టం చేశారు.

# తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు టీవీకే



**మొదటిపేజీ తరువాయి** - తమిళనాడులో కరూర్ తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని కోరుతూ తమిళగ వెట్రి కళగం పార్టీ మద్రాస్ హైకోర్టును అశ్రయించింది. సీబీఐ లేదా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ ఘటనలో కుట్ర కోణం ఉందని ఆరోపించింది. మరోవైపు టీవీకే అధినేత విజయ్ ఇంటి వద్ద భారీ భద్రతను పెంచారు. ఇదిలా ఉండగా తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 40కు చేరింది. శనివారం విజయ్ నిర్వహించిన ర్యాలీలో గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు రువ్వడం, పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం వల్లే ఈ ఘటన జరిగినట్లు టీవీకే పేర్కొంది. ఈ ఘటనపై విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా సీబీఐకి అప్పగించాలని కోరనున్నట్లు టీవీకే న్యాయవాది ఎస్ అరివళగన్ చెప్పారు. ఘటనలో కుట్ర కోణం ఉందనేందుకు స్థానిక ప్రజల నుంచి తమకు విశ్వసనీయ సమాచారం ఉందని తెలిపారు. దీనికి సంబంధించి కొన్ని సీసీటీవీ దృశ్యాలు కూడా ఉన్నట్లు తెలిపారు. ర్యాలీలో నిబంధనలను ఉల్లంఘించారంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలను అరివళగన్ తోసిపుచ్చారు. గత రెండు నెలలుగా పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించగా, ఎక్కడా ఇలాంటి ఘటనలు జరగలేదని పేర్కొన్నారు. కానీ, కరూర్‌లోనే తొక్కిసలాట జరగడంపై సందేహాలు ఉన్నట్లు చెప్పారు.అయితే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దండపాణి నివాసానికి వెళ్లి విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అభ్యర్థనను అంగీకరిస్తూ సోమవారం(సెప్టెంబర్ 29) మధ్యాహ్నం 2:15 గంటలకు హైకోర్టులోని మధురై బెంచ్‌కు కేసు విచారణకు వస్తుందని తెలిపారు. టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ నిర్మల్ కుమార్ కూడా ఇదే విషయాన్ని మీడియాకు తెలియజేశారు. అధికారికంగా ప్రకటిస్తామని కూడా తెలిపారు.

**విజయ్ ఇంటి వద్ద అదనపు భద్రత**

తొక్కిసలాట తర్వాత ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు నీలంకరాయ్‌లోని విజయ్ ఇంటి వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. 20మంది సీఆర్‌పీఎఫ్ పోలీసలను మోహరించారు. కేంద్రం ఇప్పటికే విజయ్?కు వై కేటగిరీ భద్రతను కల్పిస్తోంది. విజయ్ ఇంటి దగ్గర రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయగా, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నేతృత్వంలో 20 మందికి పైగా పోలీసులు భద్రత కల్పిస్తున్నారు. భద్రత కారణాల దృష్ట్యా ఆయన ఇంటి చుట్టూ అదనపు పోలీసు అధికారులను మోహరించారు. విజయ్ ఇల్లు ఉన్న ప్రాంతానికి అనుమానాస్పదంగా ఎవరైనా వస్తే వారిని ప్రశ్నించాలని పోలీసులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, విజయ్ ఇంటికి అదనపు భద్రత కల్పించడానికి, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సాయుధ సీఆర్?పీఎఫ్ పారామిలిటరీ సిబ్బందిని మోహరించారు.

**40కు చేరిన మృతుల సంఖ్య**

ఇదిలా ఉండగా తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 40కి పెరిగింది. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన క్షతగాత్రులకు చికిత్స అందుతోంది. శవపరీక్షలు పూర్తైన మృతదేహాలను వారి బంధువులకు అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 30 భౌతిక కాయాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. క్షతగాత్రుల్లో 26మంది డిశ్చార్జ్ కాగా మరో 67 మంది వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సెంథిల్ కుమార్ వివరించారు. వారిలో ఒకరిని మధురై వైద్య కళాశాలకు తరలించినట్లు చెప్పారు.

# సంపాదకీయం

## తగ్గింపులు సరే, క్షమాపణలు ఏవీ

కేంద్ర ప్రభుత్వానికి తుదకు వివేకోదయమయింది. ఈ సెప్టెంబర్ 3న ప్రభుత్వం విస్తృత శ్రేణి వస్తువులు, సేవలపై పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) రేట్లను హేతుబద్ధీకరించి, తగ్గించింది. శుభం. జీఎస్టీ ఇప్పుడు 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్' భావన (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే అనేకానేక పరోక్ష పన్నులను ఒకే ఒక పన్నుగా సమైక్యపరచడం)కు సన్నిహితంగా ఉన్నది, సందేహం లేదు. పలువురు రాజకీయవేత్తలు, ఎంతో మంది వ్యాపారవేత్తలు, వివిధ సంస్థలు, (నాతో సహా) వ్యక్తులు ఎందరో వస్తు సేవల పన్ను అనేది గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ వలే ఉండాలని ఎనిమిదేళ్లుగా వాదిస్తూ వస్తున్నారు. ఆగస్టు 2016లో రాజ్యాంగ (122వ సవరణ) బిల్లుపై పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు రాజ్యసభలో నేను ఆ చర్చలో పాల్గొన్నాను. ఆనాటి నా ప్రసంగంలోని కొన్ని భాగాలను ఉటంకించడం అప్రస్తుతం కాదు. నేను ఇలా అన్నాను: "వస్తు సేవల పన్నును అమలుపరచాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని తొలుత అధికారికంగా ప్రకటించింది డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వమేనన్న వాస్తవాన్ని ఆర్థికమంత్రి అంగీకరించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. 28, ఫిబ్రవరి 2005న ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో జీఎస్టీని తొలిసారి ప్రకటించారు. వస్తుసేవల పన్నులో నాలుగు ప్రధాన అంశాలు ఉన్నాయి....." "122వ రాజ్యాంగ సవరణ బిల్లులోని చాలా ముఖ్యమైన విషయాన్ని తరచి చూడదలుచుకున్నాను. మనం పరోక్ష పన్ను గురించి వ్యవహరిస్తున్నామన్న విషయాన్ని దయచేసి మరచిపోవద్దు. పరోక్ష పన్ను అనేది నిర్వచనం రీత్యా ఒక తిరోగామి పన్ను (పన్ను మొదట్లో చెల్లించేది ఒకడు. అంతిమంగా దాని భారాన్ని భరించేది మరొకడు అయినప్పుడు ఆ పన్నును పరోక్ష పన్ను అంటారు). ఏ పరోక్ష పన్ను అయినా ధనికులు, పేదలు ఒకే రీతిలో చెల్లించేదిగా ఉంటుంది.... ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు నివేదిక ఇలా పేర్కొంది: 'అధికాదాయమున్న దేశాలలో సగటు జీఎస్టీ రేటు 16.8 శాతం. భారత్ లాంటి మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఇప్పుడిప్పుడే ఆవిర్భవిస్తున్న భారత్ లాంటి దేశాలలో సగటు జీఎస్టీ రేటు 14.1 శాతం'. ప్రపంచ వ్యాప్తంగా 190కు పైగా దేశాలలో జీఎస్టీ అనేది ఏదో ఒక రూపంలో ఉన్నది. అది సగటున 14.1 శాతం%-%16.8 శాతం మధ్య ఉన్నది...." "పన్నురేట్లను మనం తక్కువగా ఉంచవలసిన అవసరమున్నది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల ప్రస్తుత ఆదాయాలను పరిరక్షించి తీరాలి... 'రెవెన్యూ తటస్థ రేటు' (రెవెన్యూ న్యూట్రల్ రేట్ %-% జీఎస్టీ వ్యవస్థలో సంస్కరణ తరువాత ప్రభుత్వం సేకరించే మొత్తం పన్ను ఆదాయం మునుపటిలాగే ఉండేందుకు దోహదం చేసే ప్రామాణిక పన్ను రేటు)ను కనుగొనడం ద్వారా ప్రభుత్వాల ప్రస్తుత ఆదాయాలను కాపాడాలి... ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో సహా ఆర్థిక నిపుణులతో సంప్రతింపులు, సమాలోచనలతో రెవెన్యూ తటస్థ రేటు 15 నుంచి 15.5 శాతంగా ఉండాలనే నిర్ణయానికి వచ్చారు. దరిమిలా ప్రామాణిక పన్నురేటు 18శాతంగా ఉండాలని సూచించారు. ప్రధాన ఆర్థిక సలహాదారు నివేదిక నుంచి గ్రహించే కాంగ్రెస్ పార్టీ ఆ ప్రామాణిక పన్ను రేటు 18 శాతం ఉండాలని కోరిందని నేను మళ్లీ చెప్పుతున్నాను..." "ప్రజల శ్రేయస్సు కోసం వారి తరపున ఎవరో ఒకరు మాట్లాడాలి కదా. ప్రజల పేరిట నేను అడుగుతున్నాను: మీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సిఫారసు చేసిన రేటునే అమలుపరచండి. ప్రామాణిక పన్ను రేటు 18 శాతం మించకుండా చూడండి... ప్రామాణిక పన్ను రేటు 18 శాతంగా ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు పరిరక్షించబడతాయని ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు తన నివేదికలో సుసంగతంగా వాదించారు. అది ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుంది. పన్ను చెల్లింపు ఎగవేతలను నివారిస్తుంది. దేశ ప్రజలందరికీ అంగీకారయోగ్యంగా ఉంటుంది. వస్తువులు, సేవలపై మీరు 24 నుంచి 26 శాతం పన్ను వసూలు చేయదలుచుకుంటే అసలు జీఎస్టీ బిల్లు తీసుకురావడమెందుకు?...." "అంతిమంగా ఒక పన్ను బిల్లులో పన్నురేటు ఎంత అనేది స్పష్టంగా పేర్కొనాలి. 70 శాతానికి పైగా వస్తువులు, సేవలకు వర్తించే జీఎస్టీ రేటు ఎట్టి పరిస్థితులలోను 18 శాతానికి మించకూడదని మా పార్టీ తరపున, నా తరపున గట్టిగా, స్పష్టంగా కోరుతున్నాను. అలాగే తక్కువ జీఎస్టీ రేటు, డీ మెరిట్ రేటు (వినియోగదారుల ఆరోగ్యానికి హానికరమైన, ప్రతికూల సామాజిక పరిణామాలకు కారణమయ్యే పొగాకు ఉత్పత్తులు, చక్కెర పానీయాలు మొదలైన వాటి వాడకాన్ని నిరుత్సాహపరిచేందుకు సదరు సరుకులపై ప్రభుత్వం విధించే ప్రత్యేక పన్ను రేటు)ను ఆ 18 శాతం ప్రామాణిక రేటు ప్రాతిపదికన నిర్ణయించాలి".

## విద్వేషాలను పెంచే హత్య




ఆయనేమీ అమెరికా ప్రభుత్వంలో కీలక పదవి నిర్వహిస్తున్నవాడు కాదు. కనీసం రాజకీయ నాయకుడు కూడా కాదు. కానీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సైద్ధాంతిక ఉపకరణాలు అందిస్తున్నవారిలో... 'అమెరికాను మళ్లీ మహోత్కృష్టంగా మారుద్దాం' (మాగా) ఉద్యమానికి తోడ్పడుతున్నవారిలో అతి ముఖ్యుడు. మూడు పదుల వయసు లోని మితవాద క్రియాశీల కార్యకర్త చార్లీ కిర్క్‌ను యూటా వ్యాలీ విశ్వవిద్యాలయంలో బుధవారం దుండగుడు కాల్చి చంపిన వైనం ఇప్పుడు అమెరికాను ఊపిరాడకుండా చేస్తోంది. ప్రముఖులను, ఉన్న పదవుల్లోని వారినీ భౌతికంగా నిర్మూలించాలని చూసే సంస్కృతి అమెరికాకు కొత్తగాదు. కానీ ఈమధ్య అది పెరిగింది. ట్రంప్ ఎన్నికల ప్రచార సభల్లో ఆయనపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. మిన్నెసోటా ప్రతినిధుల సభ స్పీకర్ ఎమెరిటా మెలిసానూ, ఆమె భర్తనూ ఇటీవలే కాల్చి చంపారు. అమెరికాలో తుపాకుల పరిశ్రమ పలుకుబడి అధికం. తుపాకి సంస్కృతిని రద్దుచేయటం మాట అటుంచి, కనీసం పరిమితులు విధించాలని చూసినా తీవ్ర వ్యతిరేకత వస్తుంది. తుపాకి కలిగివుండటం పౌరుల హక్కని, దాన్ని రద్దు చేయటమంటే జీవించే హక్కును కాలరాయటమేనని వాదిస్తారు. రిపబ్లికన్ పార్టీలో ఇలాంటివారు ఎక్కువున్నా, డెమాక్రటిక్ పార్టీలో కూడా తక్కువేం లేరు. కిర్క్ తుపాకులకు అనుకూలం. దానిపై ఒక విద్యార్థి ప్రశ్నకు జవాబు చెబుతుండగానే ఆయన హత్యకు గురయ్యారు. అమెరికాలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా అసహనం పెరిగింది. ఒక అంశంపై వాదం, ప్రతివాదం సంస్కృతి కనుమరుగవుతోంది. వినాలన్న యోచన లేదు. ఉన్నా వాదనకు జవాబు చెప్పలేక, అతనికి/ఆమెకు దురుద్దేశాలు అంటగట్టడం, అభాండాలేయటం, దౌర్జన్యానికి దిగటం పెరిగింది. ఏకీభవించకున్నా ఆ వాదనను గౌరవించాలన్న స్పృహ కొరవడింది. ఒక విశ్వాసాన్ని కలిగివున్న వ్యక్తిని హతమార్చినంత మాత్రాన ఆ విశ్వాసాన్ని నిర్మూలించటం అసాధ్యం. కానీ దురదృష్టవశాత్తూ దీన్ని నమ్ముకునే ధోరణి ప్రబలుతోంది. కిర్క్ డ్రాపౌట్ అన్న మాటేగానీ అసాధారణ ప్రతిభావంతుడు. కేవలం 18 యేళ్ల వయసులోనే 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' సంస్థ నెలకొల్పి తన మితవాద భావాలను బలంగా చెప్పగలిగే ఉపన్యాసకుడిగా రూపొందాడు. ఖజానా బాధ్యతాయుత నిర్వహణ, స్వేచ్ఛాయుత మార్కెట్లు, పరిమిత పాలనా వ్యవస్థ తదితర అంశాలపై విద్యాసంస్థల్లో ఉపన్యాసాలిచ్చాడు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పుడే 22 ఏళ్ల వయసులో 'మాగా' ఉద్యమానికి అంకితమై పనిచేశాడు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదై రిపబ్లికన్లకు ఓటేయటం వెనక కిర్క్ కృషిని గురించి చెబుతారు. అరిజోనా వంటి డెమాక్రటిక్ ప్రభావిత ప్రాంతం రిపబ్లికన్ల వైపు మొగ్గటంలో అతనిపాత్ర ప్రధానమైనది. మహిళలు, గర్భస్రావాలు, ట్రాన్స్‌జెండర్లు తదితర అంశాల్లోఅతని వైఖరిని చాలామంది జీర్ణించుకోలేరు. జాతి, మత, వర్ణ, లింగ వివక్షను నిషేధించే 1964 నాటి పౌర హక్కుల చట్టం పెద్ద తప్పిదమని కిర్క్ భావన. భారతీయులకు కిర్క్ తీవ్ర వ్యతిరేకి. 'శ్వేత జాతీయులకు ఉద్యోగాలు రావాలి... మీరంతా ఖాళీ చేసి పొండి' అని పిలుపునిచ్చాడు. తన భావాలపై ప్రశ్నించవచ్చంటూ కాలేజీలు, వర్సిటీల సందర్శన మొదలు పెట్టాడు. ఆ భావాలను పూర్వపక్షం చేస్తే అతని వాదన బలహీనపడుతుంది. కానీ భౌతిక దాడికి దిగటం వల్ల కిర్క్ భావాల బలం పెరుగుతుంది. ఈ మరణం ఎలాంటి పర్యవసానాలకు దారితీస్తుందో సామాజిక మాధ్యమాల్లోని వ్యాఖ్యలే చెబుతాయి. 'మనది యుద్ధం. కిర్క్ నేలకొరిగిన యుద్ధ వీరుడు. వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒక్కటై పోరాడాలి' అని మితవాద వ్యూహకర్త స్టీవ్ బేనన్ పిలుపునిచ్చారు. 'మనల్ని ప్రశాంతంగా బతకనీయకపోతే మనకున్న ప్రత్యామ్నాయాలు రెండే%-% పోరాడటం లేదా మరణించటం' అని ఎలాన్ మస్క్ అన్నారు. 'వామపక్షవాదులారా... మనం సంభాషించుకుందాం లేదా యుద్ధానికి దిగుదాం. మీ నుంచి మరో బుల్లెట్ బయటికొస్తే ఇక ఆఎంపిక మిగలదు' అని నటుడు జేమ్స్ వుడ్స్ హెచ్చరించారు. ఏదేమైనా ఈ వాతావరణంలో అక్కడివారే కాదు... వలసపోయినవారూ అప్రమత్తంగా ఉండక తప్పదు.

## కోయల జీవన గళం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు ఏ భాషలో పాట పాడినా... మనకు వినిపించే వారి తొలి మాట 'రేలా'. ఆదివాసీలలో ఒక తెగ అయిన కోయ గిరిజనుల సంప్రదాయ పాటలను రేల పాటలు అంటారు. రేల అంటే జలరేలా అని నిగూడార్థం.

### రాజు ప్రాణం నిలిపిన కోయ వైద్యం చాకిరీలన్నీ మావే.. అయినా సొంత ఇల్లే ఉండదు

రేల పాట ఏవిధంగా పుట్టుకొచ్చిందంటే... పూర్వం ఒకానొక ప్రాంతానికి రాజుగా 'నాగేంద్రుడు' ఉండేవాడు. అతని వీపు మీద రాచపుండు (క్యాన్సర్ పుండు) పుట్టింది. రాజు గొప్ప గొప్ప వైద్యులను పిలిపించుకొని వైద్యం చేయించుకున్నప్పటికీ ఫలితం శూన్యం. ఈ బాధ నుండి విముక్తి చేసేవారి కోసం దేశం అంతటా గాలించి, వైద్యులను తీసుకురావాలని భటులను రాజు ఆదేశించారు. వారు కోయజాతులు ఉన్న దట్టమైన అటవీ ప్రాంతానికి వెళ్లారు. కోయలను కలిసి తాము వచ్చిన విషయం తెలిపారు. ఆ పుండుకు మందు మాకు తెలుసునని కోయలు చెప్పారు. దయచేసి తమ రాజుగారి తీవ్రమైన పుండు బాధనుండి విముక్తుడిని చేయవలసిందిగా ప్రాధేయపడ్డారు భటులు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోయ జాతుల వారి సహజ గుణం. సుగుణం కూడా.

### న్యాయవాద విద్య... భవిష్యత్తుకు బాట! ప్రాణాలు పోసిన రేల జలధార

ఏడు రోజుల్లోనే ఆ రాచపుండు బాధ నుండి సంపూర్ణమైన విముక్తిని పొందాడు రాజు తనను బాధనుండి విముక్తున్ని చేసినందుకు బహుమతిగా "నా రాజ్యంలో సగం భాగం తీసుకోవాలని కోరగా.. వారు రాజ్యాలు, భూములు, ధనధాన్యాలు ఏవీ వద్దని రాజ సన్నిధిలో ఉన్న సంగీత మేళవాయిద్యాలు, సన్నాయిలు ఇస్తే చాలని అడిగి తీసుకెళ్లారు. ఆ రాజ్యం నుండి తమ ప్రాంతములకు కోయవారు పయనమయ్యారు. మార్గమధ్యలో వారికి బాగా దాహం వేసింది. ఇక నీరు లేకపోతే బ్రతకలేని పరిస్థితికి వస్తారు. అందరిలో ఒక పెద్దాయన కంటికి ఒక నీటి జల కనిపించింది. తన దాహాన్ని తీర్చుకొని వెంటనే ఆకుడొప్పలలో నీరు తీసుకొని కోయల దగ్గరకు వెళ్ళి కొంచెం కొంచెం దాహాన్ని తీరుస్తాడు. అక్కడి నుండి నెమ్మదిగా అందరూ ఆ నీటి జల



(ధార) కాడికి చేరుకొని పూర్తిగా దాహాన్ని తీర్చుకొని సేదతీరుతారు.

### పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించాలి! రేలా రేరేల రేలా రేలా..

ఈరోజు మనమందరం బతకగలిగామంటే ఈ జలనీరే కారణం. ఈ నీటి జల ఎక్కడి నుండి వచ్చింది చూద్దామని ఒకరివెంట ఒకరు నీటి జలను వెతుక్కుంటూ.. పై ప్రాంతానికి పయనించారు. అక్కడ ఒక 'రేల' వృక్షం కనబడింది. దాని వేర్ల క్రింది నుండి 'జల' ప్రవహించడం గమనించారు. మనందరికీ పునర్జన్మనిచ్చింది ఈ రేలచెట్టు అని గుర్తించారు. రేల చెట్టు క్రింది నుండి వచ్చిన నీటి జల ఇదేనని ఆనందంతో "రేలా రేరేల రేలా రేలా..... జల రేల" అని పాట పాడుతూ తమ ప్రాంతానికి చేరుకుంటారు కోయవారు. అందుకే కోయవారికి పునర్జన్మనిచ్చి తమ జీవితాలకు వెన్నెల కాంతులు ప్రసాదించిన రేలచెట్టును, దాని నుండి వచ్చిన నీటి జలను పొగుడుతూ, నాట్యం చేస్తూ రేల పాట పాడుతుంటారు. ఇప్పటికీ రేల చెట్టు వున్నచోట నీటిజల ఉండటం శాస్త్రీయత కూడా. అందుకే ఈ పాట కోయవారి సంప్రదాయ జాతి గీతంగా మారింది. ఈ రేల గీతం నేటి వరకు అందరి నోటా జానపదంగా వినిపిస్తుంటుంది.

## ఆధారాల్లేని అవినీతి

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన 665 పేజీల నివేదికలో ఎక్కడా ఫలానా వాళ్లు ఇంత లంచం ఇవ్వడం వల్ల ప్రాజెక్టు డిజైన్ మార్చేశారని గాని, ఇంత డబ్బు చేతులు మారడం వల్ల ప్రాజెక్టులో నాణ్యత లోపించిందని గాని, కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్టుగా కేసీఆర్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడి




ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని గాని ప్రస్తావించలేదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైనింగ్‌లో బ్యారేజీల నిర్మాణ స్థలం మారిందని, ప్రాజెక్టు మెయింటెనెన్స్ లోపాలు ఉన్నాయని, ఫలితంగా మేడిగడ్డలో పిల్లర్ కుంగిందని, మరో రెండు బ్యారేజీల్లో సీపేజీలు వచ్చాయని తెలిపింది. అంతేతప్ప అవినీతికి సంబంధించిన ప్రస్తావన ఎక్కడా చేయలేదు. దీంతో కాళేశ్వరంలో లేని అవినీతిని చూపించాలనుకున్న కాంగ్రెస్ పని కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు అయింది. దీంతో కనీసం సీబీఐ అయినా ఆ లేని ఈకలు దొరకపట్టుద్దేమో అన్న ఆశతో రేవంత్‌రెడ్డి ఏకంగా తాను ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ నివేదికను పక్కనపెట్టి మరీ సీబీఐకి దర్యాప్తును అప్పగించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పడిందే కాళేశ్వరంలోని అవినీతి ఆరోపణల మీద. అలాంటి విచారణ కమిషన్ తన సుదీర్ఘ నివేదికలో ఎక్కడా అవినీతి ఆరోపణలకు ఆధారాలు చూపించలేకపోవడం ఇక్కడ ప్రధానమైన విషయం. వాస్తవానికి కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ముందు కాంగ్రెస్ నేతలంతా 'నివేదిక సారాంశం' అంటూ.. కేసీఆర్ అవినీతికి ఆధారాలు దొరికాయని, లక్ష కోట్ల అవినీతి జరిగినట్టు కమిషన్ తేల్చిందని నానా హంగామా చేశారు. తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. తీరా కమిషన్ నివేదిక వారి చేతికి వచ్చేసరికి అసలు విషయం తెలిసి ఉంటుంది. అందుకే నివేదికపై అసెంబ్లీలో అర్ధరాత్రి చర్చ చేపట్టారు. సీబీఐ దర్యాప్తు పేరుతో కమిషన్ నివేదికను చెత్తబుట్టలో పడేశారు. నివేదికలో అవినీతికి ఆధారాలు ఎక్కడ చూపించారని బీఆర్ఎస్ అడుగుతుందన్న భయంతో మరుసటి రోజే అసెంబ్లీని నిరవధిక వాయిదా వేశారు. నీటిపారుదలరంగ నిపుణుడు వి.ప్రకాష్ ఇటీవల 'తెలంగాణ టుడే'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. కమిషన్ ఎదుట విచారణకు తాను కూడా హాజరయ్యానని, కానీ తన అభిప్రాయాలను నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని, ప్రాజెక్టులో లోపాలను వెతికే క్రమంలో విచారణ కమిషన్ కాళేశ్వరం అసలు లక్ష్యాలను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పక్షపాత వైఖరితో వ్యవహరించి నివేదికను రూపొందించినట్టు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్‌ను నియమించలేదు. ఎలాగైనా, ఎక్కడో ఒక దగ్గర కాళేశ్వరంలో అవినీతి మూలాలు దొరకవచ్చేమో అన్న ఆశతో నియమించింది. 15 సార్లు దాని కాల పరిమితిని పొడిగించింది. అయినా కమిషన్ ఎక్కడా అవినీతి జరిగినట్టు ఆధారాలను పట్టుకోలేకపోయింది. లేని అవినీతిని జరిగిందని కుట్ర రాజకీయాలతో ప్రచారం చేసి ప్రజలను మోసం చేయాలని చూసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సమాజానికి కచ్చితంగా క్షమాపణ చెప్పాలి. కాదు.. అవినీతి జరిగినట్లు విచారణ కమిషన్ తేల్చిందని కాంగ్రెస్ నేతలు ఇంకా వాదిస్తే కమిషన్ నివేదికలో ఏ పేజీలో, ఏ పేరాలో కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని కమిషన్ పేర్కొందో చూపించాలి.

## అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్ 334.3 బిలియన్లకు పెరిగిన సంపద



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి. కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి.

## జనవరి నుంచి బీఎండబ్ల్యూ



## కార్ల ధరలు పిరం మూడు శాతం వరకూ

ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ కార్ల తయారీ సంస్థ బాటలోనే బీఎండబ్ల్యూ ఇండియా పయనించనున్నది. జనవరి ఒకటో తేదీ నుంచి తన కార్ల ధరలు మూడు శాతం పెంచనున్నట్లు బీఎండబ్ల్యూ ఇండియా శుక్రవారం తెలిపింది. కార్ల మోడల్ వారీగా ధర పెరుగుతుందని పేర్కొంది. సాధారణంగా బీఎండబ్ల్యూ ఇండియా ఏటా రెండుసార్లు కార్ల ధరలు పెంచుతుంది. ఇన్ పుట్ కాస్ట్ పెరిగిపోవడంతో కార్ల తయారీ సంస్థలు కార్ల ధరలు పెంచుతాయి. ఇన్‌పుట్ కాస్ట్‌లో మెటీరియల్ కాస్ట్ ప్రధానంగా ఉంటుంది. దేశీయంగా తయారు చేస్తున్న బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే, బీఎండబ్ల్యూ 3 సిరీస్ లాంగ్ వీల్ బేస్, బీఎండబ్ల్యూ 5 సిరీస్ లాంగ్ వీల్ బేస్, బీఎండబ్ల్యూ 7 సిరీస్ లాంగ్ వీల్ బేస్, బీఎండబ్ల్యూ ఎక్స్1, బీఎండబ్ల్యూ ఎక్స్3, బీఎండబ్ల్యూ ఎక్స్5, బీఎండబ్ల్యూ ఎక్స్ 7, బీఎండబ్ల్యూ ఎం340ఐ కార్లతోపాటు కంప్లీట్లీ బిల్ట్ అప్ యూనిట్లు (సీబీయూ)గా తీసుకొస్తున్న బీఎండబ్ల్యూ ఐ4, బీఎండబ్ల్యూ ఐ5, బీఎండబ్ల్యూ ఐ7, బీఎండబ్ల్యూ ఐ7 ఎం70, బీఎండబ్ల్యూ ఐఎక్స్1, బీఎండబ్ల్యూ ఐఎక్స్, బీఎండబ్ల్యూ జడ్4 ఎం40ఐ, బీఎండబ్ల్యూ ఎం2 కూపే, బీఎండబ్ల్యూ ఎం4 కాంపిటీషన్, బీఎండబ్ల్యూ ఎం4 సీఎస్, బీఎండబ్ల్యూ ఎం5, బీఎండబ్ల్యూ ఎం8 కాంపిటీషన్ కూపె, బీఎండబ్ల్యూ ఎక్స్‌ఎం (హైబ్రీడ్) కార్ల ధరలు పెరుగనున్నాయి. మెర్సిడెజ్ బెంచ్ కూడా జనవరి ఒకటో




తేదీ నుంచి తన కార్ల ధరలు మూడు శాతం పెరుగుతాయని తెలిపింది.

## ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ 2.40 రెట్లు సబ్‌స్క్రిప్షన్..!


ఎన్టీపీసీ అనుబంధ సంప్రదాయేతర ఇంధన వనరుల సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ 2.40 రెట్లు సబ్ స్క్రైబ్ అయ్యింది. ఐపీఓ ద్వారా వాటాల విక్రయం శుక్రవారంతో ముగిసింది. రూ.10 వేల కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓకు వెళ్లింది. 59,31,67,575 షేర్లకు 1,42,65,07,242 బిడ్లు దాఖలయ్యాయి. అంటే 2.40 రెట్లు అధికంగా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ సబ్ స్క్రైబ్ అయిందని ఎన్ఎస్ఈ డేటా చెబుతోంది. ఇక రిటైల్ ఇండివిడ్యుయల్ ఇన్వెస్టర్లు 3.39 రెట్లు సబ్‌స్క్రైబ్ చేశారు. క్వాలిఫైడ్ ఇన్‌స్ట్యూషనల్ ఇన్వెస్టర్లు 3.32 రెట్లు సబ్‌స్క్రైబ్ చేస్తే, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 81 శాతం సబ్‌స్క్రైబ్ చేశారు. యాంకర్ ఇన్వెస్టర్ల ద్వారా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.3,960 కోట్ల నిధులు సేకరించింది. తాజా షేర్ల జారీ ద్వారా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ నిధులు సేకరించింది. ఐపీఓలో షేర్ ధర రూ.102-108గా నిర్ణయించింది. ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ (ఎన్ఆర్ఈఎల్) రుణాల చెల్లింపు, కార్పొరేట్ అవసరాలకు వినియోగానికి ఖర్చు చేయనున్నది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ లీడ్ మేనేజర్లుగా ఐడీబీఐ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ (మాజీ ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్), నువామా వెల్త్ మేనేజ్మెంట్ వ్యవహరించాయి.

## 17.7 బిలియన్ డాలర్లు పతనం 657.89 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు



ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు మరోమారు తగ్గుముఖం పట్టాయి. ఈ నెల 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 17.7 బిలియన్ డాలర్లు పతనమై 657.89 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల ఎనిమిదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గి 675.65 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ నెల 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో ప్రధానమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏఎస్) 15.5 బిలియన్ డాలర్లు క్షీణించి 569.84 బిలియన్ డాలర్లకు

# కొంపముంచిన ఓలా ఎలక్ట్రిక్ ఆ నిర్ణయంతో అందరికీ షాక్




ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల మార్కెట్ లో ఓలా సంస్థకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ కంపెనీ విడుదల చేసిన ఈవీల విక్రయాలు పెద్ద ఎత్తున జరిగాయి. స్టైలిష్ లుక్, బెస్ట్ ఫీచర్లు, అనేక ప్రత్యేకతలలో ఓలా వాహనాలు మార్కెట్ లో అడుగుపెట్టాయి. వాటికి ప్రజల నుంచి విపరీతమైన ఆదరణ లభించింది. దీంతో ఆ మార్కెట్ లో దాదాపు 20 శాతం స్థానాన్ని ఓలా ఆక్రమించింది. ఎంత వేగంగా ఎదిగిందో అంతే స్థాయిలో ఓలా విమర్శలు ఎదుర్కొంది. ముఖ్యంగా ఈ కంపెనీ ఈవీ బైక్ లు సర్వీస్ విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. వాటి పనితీరు బ్గాగాలేదంటూ కస్టమర్లు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కంపెనీ షేర్లు కూడా పడిపోయాయి. ఈ నేపథ్యంలో ఓలా తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 500 మందికి తొలగించేందుకు నిర్ణయ తీసుకుంది. భవిష్ అగర్వాల్ యాజమాన్యంలో నడుస్తున్న ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుతం ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఇప్పటికే సర్వీస్ విషయంలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్న సమయంలో కొత్తగా తన ఉద్యోగులను తొలగించాలనే నిర్ణయంతో మరో షాక్ ఇచ్చింది. కంపెనీ తన పునర్ వ్యవస్థీకరణలో భాగంగా వివిధ విభాగాల్లో వేర్వేరు స్థాయిలో ఉన్న ఉద్యోగులకు లేఅఫ్ ప్రకటించనుంది. ఓలా కంపెనీలో ఉద్యోగుల తొలగింపు జూలై నుంచే కొనసాగుతోందని తెలుస్తోంది. ఈ నెలాఖరు నాటికి ఈ ప్రక్రియ పూర్తికానుంది. అనంతరం ఉన్న ఉద్యోగులను ఉపయోగించుకుని తద్వారా మార్జిన్లు, లాభాలను పెంచుకోవాలని కంపెనీ భావిస్తోందని సమాచారం. ఈ కంపెనీ ఈ ఏడాది మార్చి నాటికి 4011 మంది ఆన్ రోల్ ఉద్యోగులను కలిగి ఉంది. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీలో జరుగుతున్న మార్పులు కొత్తమే కాదు. గతంలో ఇలా ఉద్యోగులు తొలగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. మారుతున్న వ్యాపార వ్యూహాలకు అనుగుణంగా గతంలోనూ ఇదే తరహా లేఆఫ్ ప్రక్రియను ప్రారంభించింది. తన ఎలక్ట్రిక్ వ్యాపారం కోసం కార్లు, క్లౌడ్ కిచెన్, కిరాణా డెలివరీ అనే మూడు వ్యాపారాలను మూసివేసింది. దీనివల్ల దాదాపు వెయ్యి మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఓలా కంపెనీని ప్రస్తుతం అనేక వివాదాలు చుట్టుముట్టాయి. సంస్థ కార్యకలాపాలు, సేవల విషయంలో వినియోగదారుల నుంచి పలు ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కుల ఉల్లంఘణ, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేశారంటూ ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ విషయంలో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. దీనిపై కంపెనీ స్పందించి దాదాపు 99 శాతం ఫిర్యాదులను పరిష్కరించినట్టు వివరణ ఇచ్చింది. అలాగే ఓలా వ్యవస్థాపకుడు భవీష్ అగర్వాల్, కమెడియల్ కునాల్ కమ్రా మధ్య సోషల్ మీడియాలో వివాదం కూడా జరిగింది. అయితే ఎన్ఎస్ఈలో ఓలా ఎలక్ట్రిక్ షేరు విలువ స్వల్పంగా లాభపడి రూ.68 వద్ద కొనసాగుతోంది. ఇదే ఈ కంపెనీకి కొంచెం ఊరట నిచ్చే అంశం.

## కొత్త టెన్నిస్ స్కూటర్ మార్కెట్‌ను ఆడేసుకుంటుందా
# ఇటాలియన్ బ్రాండ్ ప్రత్యేకతలు ఇవే




ద్విచక్ర వాహనాలకు మన దేశం అతి పెద్ద మార్కెట్ గా మారుతోంది. జనాభాతో పాటు ఆదాయాలు కూడా పెరుగుతుండడంతో కొనుగోలు శక్తి బాగుంది. ఇదే సమయంలో కనీస అవసరంగా మారిన ద్విచక్ర వాహనాలను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. మన దేశంలోనూ కూడా వాటికే ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రపంచంలోని దిగ్గజ కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. దీంతో రోజుకో మోడల్ మార్కెట్ లోకి విడుదలవుతోంది. ఈ జాబితాలోకి ప్రముఖ ఇటాలియన్ బ్రాండ్ వెలోసిఫెరో చేరింది. ఈ కంపెనీ తయారు చేసిన వీఎల్ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ మన దేశంతో విడుదలైంది. ఈ స్కూటర్ ధర, ప్రత్యేకతలు ఇలా ఉన్నాయి. భారతదేశంలోని ఆటో మార్కెట్ లోకి ప్రవేశిస్తున్నామని ఈ ఏడాది ప్రారంభంలో ఇటాలియన్ ఎలక్ట్రిక్ టూ వీలర్ బ్రాండ్ వెలోసిఫెరో (వీఎల్ఎఫ్) ప్రకటించింది. దానికి అనుగుణంగానే వీఎల్ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ స్కూటర్ ను విడుదల చేసింది. దీని ధర రూ.1.29 లక్షలు (ఎక్స్ ఫోరూమ్) గా నిర్ధారించింది. మహారాష్ట్రలోని కోల్హాపూర్ లో ఉన్న ప్లాంట్ లో ఈ స్కూటర్ ను తయారు చేస్తున్నారు. కేఏడబ్ల్యూ వెలోస్ మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్ తో ఈ సంస్థకు భాగస్వామ్యం ఉంది. టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ మోటారు నుంచి 157 గరిష్ట టార్క్ విడుదల అవుతుంది. దీనిలో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. దీన్ని ఒక్కసారి పూర్తిగా చార్జింగ్ చేస్తే దాదాపు 130 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. 720 వ్యాట్ చార్జర్ ను ఉపయోగించి కేవలం మూడు గంటల్లోనే బ్యాటరీని వంద శాతం చార్జింగ్ చేసుకోవచ్చు. వీఎల్ఎఫ్ టెన్నిస్ స్కూటర్ ప్రత్యేకతల విషయానికి వస్తే ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక వైపు మోనోషాక్ సెటప్ పై అధిక స్టీల్ ఫ్రేమ్ ను ఏర్పాటు చేశారు. ముందు, వెనుక రెండు చక్రాలకు డిస్క్ బ్రేకులు ఉన్నాయి. రెండు వైపులా 12 అంగుళాల రిమ్ములకు 110/80 సెక్షన్ టైర్లను వాడారు. ఈ స్కూటర్ బరువు కేవలం 88 కిలోలు మాత్రమే. సీటు ఎత్తు 780 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 140 ఎంఎంగా ఉన్నాయి. సీటు కింద కేవలం హాఫ్ ఫేస్ హెల్మెట్ ను ఉంచడానికి మాత్రమే చోటు ఉంటుంది. టెన్నిస్ స్కూటర్ లో ఎల్ఈడీ హెడ్ లైట్, ఎల్ఈడీ టైల్ లైట్, ఐదు అంగుళాల టీఎఫ్ టీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఎరుపు, తెలుపు, బూడిద రంగులలో అందుబాటులో ఉంటుంది. వీఎల్ఎఫ్ టెన్నిస్ స్కూటర్ ప్రపంచ వ్యాప్తంగా రెండు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. అయితే మన దేశంలో 1500 డబ్ల్యూ వేరియంట్ మాత్రమే దొరుకుతుంది. అంతర్జాతీయ మార్కెట్ లోకి 4000డబ్ల్యూ వేరియంట్ ను తీసుకువెళ్లారు. మన దేశంలో మార్కెట్ ను శాసిస్తున్న ఏథర్ 450 ఎక్స్, టీవీఎస్ ఐక్యూబ్, బజాజ్ చేతక్,

# ఇది లేకపోతే రోజు గడవదు ఈ వ్యాపారంతో నష్టం అనేదే ఉండదు



ప్రస్తుతం వ్యవసాయంపై మక్కువ పెరుగుతోంది. ముఖ్యంగా యువత వినూత్న పద్ధతుల్లో వ్యవయాసం చేస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నారు. నిత్యం డిమాండ్ ఉండే అలాంటి ఒక బెస్ట్ బిజినెస్ ఐడియా గురించి ఈ రోజు తెలుసుకుందాం... ఏ వ్యాపారం చేయాలన్నా ముందుగా వచ్చే అనుమానం వ్యాపారం బాగా నడుస్తుందా లేదా అనే. అయితే ప్రతీరోజూ అవసరపడే వస్తువులను వ్యాపారంగా మార్చుకుంటే భారీగా లాభాలు పొందొచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో కొత్తమీర ఒకటి. మార్కెట్లో ఎన్ని రకాల కూరగాయలు కొనుగోలు చేసినా చివరిలో కొత్తమీర లేనిది తిరిగిరాము. ఇలాంటి కొత్తమీరను పెంచడం ద్వారా ఊహకందని లాభాలను ఆర్జించవచ్చని చెబుతుంటారు. కొత్తిమీర సాగుకు పెద్దగా స్థలం, పెట్టుబడి కూడా అవసరం లేదు. మార్కెట్లో నిత్యం డిమాండ్ ఉండే కొత్తిమీర సాగుతో చాలా మంది రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. ఇంతకీ కొత్తిమీర సాగు చేయడానికి ఎంత పెట్టుబి అవసరం ఉంటుంది.? లాభాలు ఎలా ఉంటాయి.? లాంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఎకరా స్థలంలో కొత్తమీర సాగు చేయడానికి కేవలం రూ. 15 నుంచి రూ. 20 వేలు మాత్రమే అవుతోంది. ఒక ఎకరాలో పండిన కొత్తమీరను విక్రయించడం ద్వారా సుమారు రూ. 50 నుంచి రూ. 60 వేల వరకు లాభాలు ఆర్జించవచ్చు. ఈ లెక్క చూసుకుంటే ఎకరానికి సుమారు రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు లాభం పొందొచ్చన్నమాట. ఇక కొత్తమీర సాగును అక్టోబర్ నెలలో ప్రారంభిస్తే మంచిదని నిపుణులు చెబుతుంటారు. ఎకరంన్నర పొలంలో 15 నుంచి 20 కిలోల విత్తనాలను వసుకోవచ్చు. ఇక నీరు కూడా తక్కువే అవసరపడుతుంది. డ్రిప్ ద్వారా నీటిని అందించాల్సి ఉంటుంది. సాధారణంగా కొత్తమీర పంట రెండున్నర నుంచి మూడు నెలల్లో చేతికి వస్తుంది. కానీ రైతులు దాని పచ్చి ఆకులను విత్తిన ఒక నెల తర్వాత విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందొచ్చు. ఖాళీ స్థలం ఉండి మంచి నీటి సదుపాయం ఉంటే కొత్తమీర బెస్ట్ వ్యాపారంగా భావించాలి. కొత్తమీరను మార్కెట్లలో హోల్ సేల్‌లో విక్రయించుకోవడం వల్ల మంచి లాభాలు ఆర్జించవచ్చు. కొన్ని సందర్భాల్లో ఒక్క కొత్తమీర కట్ట రూ. 5 పలికిన సందర్భాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా సమ్మర్ నాటికి పంట చేతికొచ్చేలా ప్లాన్ చేసుకుంటే లక్షల ఆదాయాన్ని ఆర్జించవచ్చు.

# బంగారం ధర రూ.64 వేలకు పడిపోనుందా ధరలు ఎప్పుడు తగ్గుతాయి




గత మూడు నాలుగు రోజులుగా బంగారం ధరల్లో పెరుగుదల కనిపిస్తోంది. అప్పటి నుండి, బంగారం ఆస్తులలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులు చాలా ప్రయోజనాలను పొందారు. అయితే ఇన్వెస్టర్ల బంపర్ ఎర్నింగ్స్ చూసి మీరు బంగారాన్ని ఇన్వెస్ట్ చేయాలని లేదా కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే, ఈ వార్త మీకు ఉపయోగపడుతుంది. రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ సొల్యూషన్స్ యూనిట్ అయిన నివేదిక ప్రకారం.. బంగారంపై పెట్టుబడి పెట్టే వ్యక్తులుముందుకు వెళ్లడం కష్టంమే. నివేదిక ప్రకారం, వచ్చే ఏడాది అంటే 2025లో బంగారం ధర భారీగా తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. బంగారం ధర ప్రస్తుత స్థాయి కంటే 15 శాతం తగ్గవచ్చు. ఇదే జరిగితే వచ్చే ఏడాది దేశీయ మార్కెట్‌లో బంగారం ధర 10 గ్రాములకు రూ.64,000 స్థాయికి చేరవచ్చని నివేదిక పేర్కొంది. వచ్చే ఏడాది బంగారం తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి బంగారం ధర తగ్గుముఖం పట్టింది. దీని తర్వాత కూడా, వచ్చే ఏడాది బంగారం ధరలో పెద్ద హెచ్చుతగ్గులు ఉండవచ్చు. వడ్డీరేట్లలో కోత, అమెరికా ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల, డాలర్ బలపడటం ఇందుకు ప్రధాన కారణాలు.

### ఏజెన్సీ అంచనాలు ఖచ్చితమైనవి...

బంగారం ధరకు సంబంధించి అంచనాలు చాలా వరకు ఖచ్చితమైనవని గమనించాలి. %దీవీ×% 2024 సంవత్సరానికి బంగారం ధర ఔన్సుకు 2,375 వద్ద దాని మునుపటి అంచనాను కొనసాగించింది. సంవత్సరానికి బంగారం సగటు ధర ఔన్సుకు %వి%2,352 వద్ద ఉంది. అయితే, ట్రంప్ విజయం తర్వాత బంగారం ధరలో భారీ పతనం కనిపించింది. ఈ కాలంలో పెట్టుబడిదారులు బంగారం నుండి డబ్బును ఉపసంహరించుకున్నారు. ఇతర ఎంపికలలో పెట్టుబడి పెట్టారు. 2025 మొదటి త్రైమాసికంలో జనవరి మార్చి మధ్య బంగారం ధర డాలర్‌కు 2,200 నుండి 2,600 మధ్య ఉండవచ్చని అంచనా వేసింది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధర ఔన్స్‌కు 2,600 డాలర్లుగా ఉంది. ప్రస్తుతం బంగారం దిగుమతిపై 6 శాతం సుంకం విధిస్తున్నారు. బీఎంఐ అంచనా ప్రకారం, గ్లోబల్ మార్కెట్‌లో బంగారం ధర %వి%2,200 కంటే తక్కువగా ఉంటే, అది ప్రస్తుత రేటు కంటే దాదాపు 15 శాతం తక్కువగా ఉంటుంది. ధరను పరిశీలిస్తే దేశీయ మార్కెట్‌లో దీని ధర రూ.64,200 వరకు రావచ్చని నివేదికల ద్వారా తెలుస్తోంది. బంగారం ధరకు సంబంధించి కామా జ్యువెలరీ ఎండి కొలిన్ షా మనీ9 లైవ్‌తో మాట్లాడుతూ.. ప్రపంచ, దేశీయ మార్కెట్లలో బంగారం ధరలో కరెక్షన్ కనిపించిందని చెప్పారు. గ్లోబల్ మార్కెట్లలో అత్యధికంగా ఉన్న బంగారం ధరలు 6 శాతానికి పైగా తగ్గాయని,

## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## మారుతి కార్ల ధరలు మరింత పైకి

4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ




కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

### మహీంద్రా, ఎంజీ కూడా..

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.

## బంగారం కడ్డీలపై హాల్‌మార్కింగ్!




బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా కొనుగోలుదారులకు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతో ఈ హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ రంగం లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్ల క్రితం అమలులోకి వచ్చిన హాల్‌మార్కింగ్ విధానంతో 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్ వేసుకున్నట్లు తెలిపారు. 2023లో 44 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ బంగారు, ఆభరణాల మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం ఎగుమతి కలిగిన భారత్..మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 3.5 శాతంగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు 1.95 లక్షల రిజిస్టర్డ్ జ్యూవెల్లర్లు హాల్‌మార్కింగ్ ఆభరణాలను విక్రయిస్తున్నారు.

## త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

# 7.2 కాదు.. 6.6 శాతమే!



**జీడీపీ వృద్ధి అంచనాలకు ఆర్బీఐ కోత**
**దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు**
**ద్రవ్యోల్బణం 4.8 శాతానికి పెరగొచ్చు**
**తాజా ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్**
**కీలక వడ్డీరేట్లు ఈసారీ యథాతథం**
**సీఆర్ఆర్ అర శాతం తగ్గింపు**

దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా ద్రవ్యసమీక్షలో ప్రస్ఫుటంగా కనిపించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఆర్బీఐ తగ్గించిన జీడీపీ వృద్ధిరేటు అంచనాలే ఇందుకు నిదర్శనం. ఈసారి 6.6 శాతానికే వృద్ధిరేటు పరిమితం కావచ్చని ఆర్బీఐ పేర్కొన్నది మరి. గతంలో 7.2 శాతంగా ఈ అంచనా ఉండటం గమనార్హం. ఇప్పటికే ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో దేశ జీడీపీ అధికారిక గణాంకాలు 7 త్రైమాసికాల కనిష్ఠాన్ని తాకుతూ 5.4 శాతంగానే నమోదైన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) కూడా ఒకింత ఆందోళన వెలిబుచ్చిన సంగతి విదితమే. కాగా, అకాల వర్షాలు ఆగిపోతే, కేంద్ర ప్రభుత్వం మౌలిక రంగాభివృద్ధికి పెట్టుబడులను పెడుతూపోతే వృద్ధిరేటు తిరిగి పుంజుకోవచ్చన్న ఆశాభావాన్ని శుక్రవారం ద్రవ్యసమీక్ష అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆయా రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని, ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత ఎగదోయవచ్చన్న ఆందోళననూ కనబర్చారు. ఇదిలావుంటే ఊహించినట్టుగానే తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలోనూ రెపో రేటు జోలికి ఆర్బీఐ వెళ్లలేదు. ఆరుగురు సభ్యుల ద్రవ్యవిధాన కమిటీలో నలుగురు కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచేందుకు మొగ్గుచూపారు.

### ధరలు తగ్గవ్

ధరలు ఇప్పట్లో తగ్గేలా లేవని ఆర్బీఐ తేల్చేసింది. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాను పావు శాతానికిపైగా పెంచేసింది. 4.8 శాతంగా ప్రకటించింది. మునుపు ఇది 4.5 శాతంగానే ఉండటం గమనార్హం. ఇక ఆహారోత్పత్తుల ధరలు అదుపులోకి రావడం లేదని, దీంతో ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలోనూ రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగేందుకే అవకాశాలున్నాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ చెప్తున్నారు. 5.7 శాతంగా నమోదు కావచ్చన్నారు. అయితే జనవరి-మార్చిలో 4.5 శాతానికి దిగిరావచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఏడాది అక్టోబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.2 శాతానికి చేరిన సంగతి విదితమే. గత ఏడాది సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయికి వెళ్లడం ఇదే తొలిసారి. కూరగాయలు, వంటనూనెలు, పప్పుధాన్యాల రేట్లకు రెక్కలు తొడగడమే ఇందుకు కారణం.

### మ్యూల్‌హంటర్.ఏఐ

ఆర్థిక మోసాలకు తావిస్తున్న మ్యూల్ అకౌంట్లకు అడ్డుకట్ట వేసేందుకు 'మ్యూల్‌హంటర్.ఏఐ'కి శ్రీకారం చుట్టామని, ఇందులో భాగస్వామ్యం కావాలని బ్యాంకులను ఆర్బీఐ కోరింది. డబ్బును ఎరగా చూపి అమాయకుల చేత బ్యాంకుల్లో నేరగాళ్లు తెరిపించే ఖాతాలనే మ్యూల్ అకౌంట్స్ అంటారు. అయితే క్రిమినల్స్ తమ అక్రమార్జనను ఈ ఖాతాల్లో భద్రపర్చుకొని తప్పించుకు తిరుగుతుండటాన్ని ఆర్బీఐ గుర్తించింది. ఈ ఖాతాలను కనిపెట్టి చెక్ పెట్టడంపై దృష్టి పెట్టిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్.. మ్యూల్‌హంటర్.ఏఐని అభివృద్ధిపర్చింది. రెండు భారీ ప్రభుత్వ రంగ బ్యాంకులతో కలిసి చేపట్టిన మ్యూల్‌హంటర్.ఏఐ పైలట్ ప్రాజెక్ట్‌లో ఉత్సాహవంతమైన ఫలితాలు వచ్చాయనీ దాస్ చెప్పారు. కాబట్టి బ్యాంకులన్నీ సహకరిస్తే ఈ అక్రమ కార్యకలాపాలకు ఇట్టే చెక్ పెట్టవచ్చన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సైతం మ్యూల్‌హంటర్.ఏఐని వినియోగించుకోవాలని బ్యాంకులకు సూచించింది.

### 4 శాతానికి సీఆర్ఆర్ తగ్గింపు

ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల నడుమ కీలక వడ్డీరేట్ల తగ్గింపుల జోలికి వెళ్లలేకపోతున్న ఆర్బీఐ.. ఆర్థిక మందగమనం సంకేతాల మధ్య ఈసారి ద్రవ్యసమీక్షలో నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని తగ్గించింది. తద్వారా మార్కెట్‌లో రుణ లభ్యతను పెంచింది. అర శాతం కోత పెడుతూ 4.5 శాతం నుంచి 4 శాతానికి సీఆర్ఆర్‌ను పరిమితం చేసింది. ఈ నిర్ణయం రెండు విడుతల్లో అమల్లోకి రానుండగా, డిసెంబర్ 14, 28 తేదీల్లో బ్యాంకులకు సీఆర్ఆర్ మిగులు నిధులు అందుబాటులోకి వస్తాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ స్పష్టం చేశారు. దీంతో బ్యాంకుల్లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నగదు నిల్వలు రానున్నాయి. 2022 మే 4న సీఆర్ఆర్‌ను 4 శాతం నుంచి 4.5 శాతానికి ఆర్బీఐ పెంచింది. మే 21 నుంచే ఆ నిర్ణయం అమల్లోకి వచ్చింది. అప్పట్నుంచి అది అలాగే ఉన్నది. కాగా, వాణిజ్య బ్యాంకులు తాము కస్టమర్ల నుంచి సేకరించిన డిపాజిట్లలో కొంతమేర బ్యాంక్ వాల్ట్స్‌లో లేదా ఆర్బీఐ వద్ద పెట్టాల్సి ఉంటుంది. ఆ మొత్తాలకు సంబంధించిన నిష్పత్తే సీఆర్ఆర్. ఇప్పుడు బ్యాంకులు తమ డిపాజిట్లలో 4 శాతం పక్కకు పెట్టాల్సి ఉంటుంది. వీటిపైన బ్యాంకులకు ఎలాంటి ఆదాయం ఉండదు. ఖాతాదారుల ప్రయోజనార్థం ఆర్బీఐ సీఆర్ఆర్‌ను అమలుపరుస్తూ ఉంటుంది. కీలక వడ్డీరేట్లు యథాతథం. వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ 6.5 శాతం వద్దే రెపో రేటు. ప్రవాసుల విదేశీ కరెన్సీ డిపాజిట్లను ఆకర్షించేందుకు ఆర్బీఐ వాటిపై వడ్డీరేట్లను పెంచింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనమవుతున్న నేపథ్యంలో ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. వివిధ కాలపరిమితి డిపాజిట్లపై తక్షణమే పెరిగిన వడ్డీరేట్లు అమల్లోకి వచ్చాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రీ-సాంక్షన్డ్ రుణాలకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ ఆర్బీఐ అనుమతిచ్చింది. దీంతో రుణాల లభ్యత మరింత సులభతరమైనైట్టైంది. కాగా, త్వరలోనే ఈ నిర్ణయానికి సంబంధించిన మార్గదర్శకాలను రిజర్వ్ బ్యాంక్ విడుదల చేయనున్నది. డాలర్ ముందు రూపీ వెలవెలబోతున్న తరుణంలో విదేశీ వాణిజ్య లావాదేవీల్లో డాలర్ చలామణిని తగ్గించేలా ఏ చర్యల్నీ తీసుకోవడం లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయితే డాలర్ పెరుగుదల ప్రభావం వాణిజ్యంపై పడకుండా ఇతర మార్గాల్లో ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నది. కొన్ని దేశాలతో స్థానిక కరెన్సీల్లోనే పరస్పర వాణిజ్య లావాదేవీలకు ఆర్బీఐ కృషి చేస్తున్నది తెలిసిందే.

### తదుపరి ద్రవ్యసమీక్ష వచ్చే ఏడాది ఫిబ్రవరి 5-7 తేదీల్లో.

ధరల గుర్రానికి కళ్లెం వేయాలి: దాస్ వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచిన నేపథ్యంలో వృద్ధిరేటుకు ఊతమిచ్చేలా ఇకనైనా వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీంతో ద్రవ్యోల్బణం కట్టడే తమ లక్ష్యమని, ధరల గుర్రానికి కళ్లెం వేయడంపైనే ప్రధానంగా దష్టి పెడుతాంటూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. ఇక ఈ జూలై-సెప్టెంబర్‌లో దేశ జీడీపీ 5.4 శాతానికి పడిపోవడం, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 6 శాతాన్ని దాటేయడంతో వృద్ధిరేటును పెంచేందుకు, ద్రవ్యోల్బణాన్ని దించేందుకు అవసరమైన అన్ని సాధనాలనూ ఉపయోగిస్తున్నామని దాస్ చెప్పారు.

### మీకు నేను హెడ్‌లైన్ కాను

పదవీకాలం పొడిగింపుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు 'ఈ విషయంలో నేను మీకు ఏ హెడ్‌లైన్ ఇవ్వను' అంటూ దాస్ సమాధానాన్ని తోసిపుచ్చారు. ఈ నెల 10తో ఆర్బీఐ గవర్నర్‌గా దాస్ పదవీకాలం ముగియనున్నది. ఇప్పటికే దాస్ టెన్యూర్‌ను కేంద్ర ప్రభుత్వం మూడేండ్లు పెంచిన విషయం తెలిసిందే. 2021లో పదవీకాలం నెల రోజుల్లో ముగుస్తుందనగా పొడిగించారు. ఆర్బీఐ గవర్నర్‌గా ఊర్జిత్ పటేల్ రాజీనామాతో దాస్ వచ్చిన సంగతి విదితమే. ఇక ఆర్బీఐ చరిత్రలో అత్యధిక కాలం గవర్నర్‌గా పనిచేసినవారి జాబితాలో బెనగల్ రామారావు తర్వాత దాస్‌దే స్థానం. ఆర్బీఐ తదుపరి గవర్నర్ ఎవరన్నది ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో కూడిన కమిటీ నిర్ణయిస్తుంది.

### ఎవరేమన్నారు?

ఈసారి ద్రవ్యసమీక్షలో దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థకు కలిసొచ్చే నిర్ణయాలనే ఆర్బీఐ ప్రకటించింది. సీఆర్ఆర్ తగ్గింపు, విదేశీ కరెన్సీ డిపాజిట్లపై వడ్డీరేట్ల పెంపు, పూచీకత్తులేని వ్యవసాయ రుణాల పరిమితిని పెంచడం బాగుంది.

## మార్కెట్లోకి హోండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుందాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హోండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హోండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హోండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.




### హోండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హోండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హోండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఫ్యాబ్రిక్ అప్ హోల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హోల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రైంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.


### హోండా అమేజ్ వీఎక్స్ ఇలా

హోండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రాజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

### రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హోండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

## కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా మోటరోలా ఎడ్జ్ 50 నియో



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4-అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి. మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్వోసీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ కెమెరా

